ChimataMusic.com

## సుధా.. రాగ సుధా.. అనురాగ సుధా..

**చిత్రం: ముత్తైదువ (1979)**

**పాడినవారు: S P బాలు**

**గీతరచయిత: ఆచార్య ఆత్రేయ**

**సంగీతం: K V మహదేవన్**

---

**పల్లవి:**

సుధా.. రాగ సుధా.. అనురాగ సుధా..

నీ పేరు సుధ.. నీ రూపు సుధ..

నీ పెదవి సుధ.. నీ పలుకు సుధ..

నీ తలపు సుధా.. కాస్త తెలుపు సుధ!!

**చరణం 1:**

పాలకడలిలో పుట్టిన సుధవో??

నీలినింగిలో వెలిగే సుధవో??

పూలగుండెలో పుట్టే సుధవో??

పూర్వజన్మ అందించిన సుధవో??

కాస్త తెలుపు సుధ!!

సుధా.. రాగ సుధా..

## చరణం 2:

అరుణారుణరాగం నీ వదనంలో కుంకుమ తిలకం..

చెరిపేస్తే చెరగని ఆ సౌభాగ్యం..

చిరంజీవి కావడమే నాకు వరం!!

సుధా.. రాగ సుధా..

## చరణం 3:

కోవెలలో అగుపించిన దేవతవు..

నా దేవతపై నను కోవెల చేసావు..

కోవెలలో అగుపించిన దేవతవు..

నా దేవతపై నను కోవెల చేసావు!!

గుడిలో మ్రోగే మంగళవాద్యం..

నీ మెడలో కాగల మంగళసూత్రం!!

సుధా.. రాగ సుధా.. అనురాగ సుధా..

నీ పేరు సుధ.. నీ రూపు సుధ..

నీ పెదవి సుధ.. నీ పలుకు సుధ..

నీ తలపు సుధా.. కాస్త తెలుపు సుధ!!

సుధా.. రాగ సుధా..